# సమస్యల పరిష్కారానికే భూ భారతి




- రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరచుకోవాలి
- జహీరాబాద్ ఆర్డీవో రామ్ రెడ్డి

**ఝరాసంగం, జూన్ 3 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి పథకం, రెవెన్యూ సదస్సులను మంగళవారం మండల పరిధిలోని కృష్ణాపూర్, నర్సాపూర్, కమల్ పల్లి గ్రామంలో తహసీల్దార్ తిరుమల రావు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులను ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను జహీరాబాద్ ఆర్డీఓ రామ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా తమ భూమి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. భూ సమస్యలున్న రైతులు రెవెన్యూ సదస్సులలో పాల్గొనాలని సూచించారు. భూ సమస్యలను రైతులు అధికారులకు దరఖాస్తులు అందజేయాలని, రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటికి పరిష్కారం మార్గాలను చూస్తామన్నారు. రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం భారతి చట్టాన్ని మీ ముందుకు తీసుకు వచ్చిందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహశీల్దార్ కరుణాకర్ రావు, ఆర్ ఐ రామారావు, రెవెన్యూ సిబ్బంది, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తన ఉత్పత్తికి శ్రీకారం

**నారాయణఖేడ్, జూన్ 3 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ మండల్ జూకల్ శివారు రైతు వేదికలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా గ్రామస్థాయిలో నాణ్యమైన విత్తన ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నాణ్యమైన విత్తనం రైతన్నకి నేస్తం ప్రారంభించారు. ఈకార్యక్రమం ప్రతి రెవెన్యూ గ్రామం నుంచి ముగ్గురు అభ్యుదయ రైతులను ఎంపిక చేసి, వారికి కె ఎన్ ఎం-1638 రకానికి చెందిన సన్నగింజ వరి విత్తనాలు 10 కిలోల బస్తాను ఎం జి జి 295 రకానికి చెందిన పెసర 3 కిలోల బస్తా విత్తనాలను, డబుల్ ఆర్ జి 93 రకానికి చెందిన కంది 3 కిలోల బస్తా విత్తనాలను ఉచితంగా (ప్రతీ బస్తాకు కేవలం రూ.50 నామ మాత్రపు ఖర్చుతో అందజేశారు. మొత్తం 113 మంది రైతులకు ఒకరికి ఒకటి చొప్పున 113 బస్తాలు పంపిణీ చేశారు. రైతులు ఈ విత్తనాలను స్వయంగా ఉత్పత్తి చేసుకుని, అదే గ్రామంలోని ఇతర రైతులకు సరఫరా



చేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో స్తానిక ఏ డి ఏ, నూతన్ కుమార్, ఎం ఏ ఓ, శంకర్, ఏ ఈ ఓస్' వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త రమేష్ వ్యవసాయ విస్తరణ అధికారులు రాందాస్, సతీష్, సవిత, రఘునాథ్, సురేష్ , హరీష్, డా. బి. బాలాజీ నాయక్ ను జిల్లా నోడల్ అధికారిగా నియమించగా, ప్రతి మండలానికి ఒక శాస్త్రవేత్తను కేటాయించారు. వారు పంటకాలంలో రైతుల పొలాలను సందర్శించి, అవసరమైన సాంకేతిక మార్గదర్శనాన్ని అందిస్తారు. ఈ కార్యక్రమం శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయాధికారులు, విస్తరణ అధికారులు పర్యవేక్షణలో గ్రామస్థాయిలో నిరంతరంగా కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# కురుమల స్థితిగతులపై వీడియో చిత్రీకరణ

**సదాశివపేట, జూన్ 3 (సిరి న్యూస్) :** మంగళ వారం నాడు గాయకులు ఏపూరి సోమన్న నిర్వహిస్తున్న గొర్రెలపై కురుమలపై వీడియో షూటింగ్ కార్యక్రమానికి గాయకుడు ఏపూరి సోమన్న ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ నగేష్ కురుమ కార్యక్రమానికి విచ్చేసి కొబ్బరికాయ కొట్టి బీరప్ప స్వామి మందిరం వద్ద షూటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కురుమలు వారి స్థితిగతులు మరియు వారిపై జరుగుతున్న దాడులు కురుమలు అంటే వారి కులవృత్తి ఏమిటి అన్ని విషయాలను అక్కడికి వచ్చిన వారికి వివరించడం జరిగింది. కురుమ విద్యార్థి హాస్టల్ ట్రస్ట్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పోచారం రాములు, మండల కురుమ సంఘం అధ్యక్షులు గడ్డమీద సత్యనారాయణ, గొర్రెల పెంపకం దారుల మాజీ డైరెక్టర్ నగేష్, కురుమ యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇందూరి రమేష్, కురుమ సంఘం జిల్లా నాయకులు రవికుమార్, ఆంజనేయులు, బీసీ యువత జిల్లా అధ్యక్షులు గోరుగంటి రమేష్, కురుమ సంఘం నాయకులు తొగర్ పల్లి రాజు, దశరథ్, సురేష్, నర్సింలు, శివయ్య, రవి, రాజు, గ్రామ పెద్దలు మరియు యువకులు కురుమ కుల సోదరులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు

- తహసీల్దార్ ఫర్హీన్ షేక్






**హత్నూర, జూన్ 3 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి కార్యక్రమం ద్వారా హత్నూర మండలం లో తాసిల్దార్ ఫర్హీన్ షేక్ నేతృత్వంలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారు. మంగళవారం మధుర, హత్నూర గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్తుల నుండి దరఖాస్తులు స్వీకరణ రైతుల భూ సమస్యలను తాసిల్దార్ ఫర్హీన్ షేక్ కు వినతి ద్వారా వారి వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఫర్హీన్ షేక్ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ టీములు రెండు విభాగాలుగా ఏర్పడి తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్ గ్రామాలలో భూ సమస్యలు వినతి లను స్వీకరించి పరిష్కారం దిశగా ప్రభుత్వం అధికారులను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. 1. హత్నూర గ్రామం లో :35 , మధుర గ్రామం : 09. మొత్తం 44 రెవెన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులు లని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ దావూద్ ఆర్ ఐ ,హరిబాబు రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోదర భావంతో పండుగలు జరుపుకోవాలి

- శాంతి సమావేశంలో గుమ్మడిదల ఎస్ ఐ భరత్ భూషణ్




**గుమ్మడిదల, జూన్ 3 (సిరి న్యూస్) :** మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని గుమ్మడిదల ఎస్ ఐ భరత్ భూషణ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన గుమ్మడిదల లోని రైతు సంఘం భవనంలో బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ హిందూ ముస్లిం సోదర భావంతో ఉండాలని సూచించారు. విద్వేషాలను రగిలించే సంఘటనలకు పాల్పడవద్దు అంటూ సూచించారు. వాట్సాప్ గ్రూప్ లలో మతాలకు సంబంధించి రెచ్చగొట్టే విధంగా ఎవరు కూడా పోస్టులు చేయరాదని తెలిపారు. అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోవులను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏదైనా సమస్యలు వస్తే పోలీసులకు సమాచారం అందించి సకాలంలో పరిష్కరించుకునే విధంగా చూడాలని కోరారు. అన్ని మతాలకు పోలీసు వ్యవస్థ సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, గ్రామ దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి, జైపాల్ రెడ్డి, హుస్సేన్, ఫయాజ్, మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి , అమ్మగారి వెంకట్ రెడ్డి, పోచగారి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు